




Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com

ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 648 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర సోమవారం 26 జనవరి 2026 పేజీలు : 4 వెల : అమూల్యం







# త్యాగంతోనూ ధర్మ పరిరక్షణ సాధ్యమని చాటిన మహనీయుడు శ్రీ గురు తేగ్ బహదూర్

-ఆయన బలిదానం పొరుగు దేశాల్లో హిందువుల వేదన గుర్తు చేస్తోంది

- అది చరిత్ర కాదు.. మనందరికీ హెచ్చరిక - ప్రతి పౌరుడూ ధర్మ పరిరక్షణను బాధ్యతగా స్వీకరించాలి

- దేశ సార్వభౌమాధికార పరిరక్షణ కోసం నిలబడాలి

-శ్రీ గురు తేగ్ బహదూర్ సింగ్ షాహిదీ సమాగమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





నాందేడ్, సింహగర్జన సంపాదకుడు డా సునీల్ కుమార్ యాండ్ర, జనవరి 25 : తల్వార్ తోనే కాదు త్యాగంతోనూ ధర్మ పరిరక్షణ సాధ్యమని చాటిన మహనీయుడు శ్రీ గురు తేగ్ బహదూర్ జీ అని తనది కాని ధర్మం కోసం తన శిరస్సుని త్యాగం చేసిన మహనీయుడు ఆయన. అందుకే చరిత్ర శ్రీ గురు తేగ్ బహదూర్ సింగ్ జీని ధరమ్ ది చాదర్.. ఔర్ హింద్ ది ఛాదర్ గా కీర్తిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఆయన బలిదానాన్ని యావత్ భారత దేశం సత్యం, సాహసం, భావోద్వేగంతో ముందుకు తీసుకువెళుతుందని చెప్పారు. శ్రీ తేగ్ బహదూర్ జీ స్ఫూర్తితో ప్రతి పౌరుడు ధర్మాన్ని ఒక హక్కుగా కాకుండా బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. స్వతంత్ర ఫలాలను అనుభవించే ప్రతి భారతీయ పౌరుడు మన దేశ ఔన్నత్యాన్ని భుజస్కందాలపై మోస్తున్నామన్న సంగతిని గుర్తెరిగి మసలుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు ధర్మాన్ని కేవలం ఒక సంప్రదాయంగా మాత్రమే కాదు బాధ్యతగా స్వీకరించాలి. స్వాతంత్ర్యాన్ని ధర్మ సాధన మార్గంగా ముందుకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఆదివారం సాయంత్రం మహారాష్ట్రలోని నాందేడ్ లో ప్రముఖ సిక్కు గురువు శ్రీ తేగ్ బహదూర్ సింగ్ జీ 350వ షాహిదీ సమాగమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ 350 ఏళ్లు గడచినప్పటికీ మనమంతా శ్రీ గురు తేగ్ బహదూర్ సింగ్ జీ బలిదానాన్ని స్మరిస్తున్నామంటే ఆయన త్యాగం కేవలం ఒక చారిత్రక సంఘటన మాత్రమే కాదు. ప్రతి మనిషిలోని వివేకానికి పరీక్ష పెట్టిన ఘటన. 1675 నవంబర్ 24వ తేదీన ఢిల్లీలోని చాందినీ చౌక్ వద్ద పెద్ద సమూహం నిలబడి ఉన్నా అందరిలోనూ తెలియని భయం వ్యాపించి ఉంది. ఓ వైపు సమూహం మరోవైపు ప్రభుత్వం, ఇంకో వైపు ఓ శాంతి దూత ఉన్నారు. తన త్యాగంతో ధర్మ పరిరక్షణ సాధ్యమన్న విషయం ఆ దూతకి తెలుసు. బలిదానం అయిన ఆయన్ను తీసుకువెళ్లేందుకు కూడా ఎవరూ సాహసించలేదు. ఆయన బలిదానం నేడు పొరుగు దేశాల్లో ఉన్న హిందూ మైనారిటీల వేదనను గుర్తు చేస్తుంది. శ్రీ గురు తేగ్ బహదూర్ జీ త్యాగం ఒక చరిత్ర మాత్రమే కాదు. మనందరికీ ఒక హెచ్చరిక. ఈ వేదిక నుంచి భారతీయ యువతకు ఒక మాట చెప్పదలచుకున్నా. శ్రీ గురు తేగ్ బహదూర్ జీ జీవితం నుంచి నేర్చుకోవాల్సింది ఒకటే. మన దేశానికి నేడు బలంగా మాట్లాడే స్వరం అవసరం లేదు.. ఉన్నతమైన వ్యక్తిత్వంతో కూడిన స్వరం అవసరం.

# నాందేడ్ చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

-ప్రభుత్వ అతిథి హోదాలో స్వాగతించిన మహారాష్ట్ర ప్రభుత్వం

-శ్రీ గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ ఆత్మార్పణ దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

నాందేడ్, సింహగర్జన సంపాదకుడు డా సునీల్ కుమార్ యాండ్ర, జనవరి 25 : ప్రముఖ సిక్కు గురువు శ్రీ గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ ఆత్మార్పణ దినోత్సవం వేడుకల్లో పాల్గొనేందుకు నాందేడ్ విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ప్రభుత్వ అతిథిగా మహారాష్ట్ర సర్కార్ స్వాగతం పలికింది. నాందేడ్ లోని శ్రీ గురు గోవింద్ సింగ్ విమానాశ్రయంలో మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, రాజ్యసభ సభ్యుడు అశోక్ చవాన్, ఆయన కుమార్తె భోకార్ శాసన సభ్యురాలు శ్రీజయ చవాన్, శాసన మండలి సభ్యుడు రాజార్ కర్, నాందేడ్ జిల్లా కలెక్టర్ రాహుల్ ఖరడ్లే తదితరులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఘనంగా స్వాగతం పలికారు. బస దగ్గర నాందేడ్ జిల్లా ఇంఛార్జ్ మంత్రి అజిత్ సావే, రాజ్యసభ సభ్యుడు అజిత్ గోప్ చడే, ఆర్.ఎస్.ఎస్. ప్రముఖులు రాజేంద్ర కోడగే తదితరులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను స్వాగతించారు.





# ఈ బడ్జెట్ సెషన్‌లోనే అమరావతికి రాజముద్ర:

- ఎంపీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం-జనవరి 28 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

-టీడీపీ ఎంపీలతో సీఎం చంద్రబాబు సమావేశం -అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుపై దృష్టి సారించాలని సూచన

-పోలవరం, నల్లమల సాగర్, పూర్వోదయ పథకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీలకు స్పష్టం

-వివాదాలకు తావివ్వకుండా రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టులకు అనుమతులు సాధించాలని ఆదేశం

రాష్ట్రాభివృద్ధిలో పార్లమెంట్ సభ్యుల భాగస్వామ్యం అత్యంత కీలకమని, కేంద్రం నుంచి వీలైనన్ని ఎక్కువ నిధులు, ప్రాజెక్టులు సాధించడం ద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై గట్టిగా గళం విప్పాలని, తమ నియోజకవర్గాల అభివృద్ధి అవకాశాలు, సమస్యల పరిష్కారాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ (టీడీపీపీ) సమావేశం జరిగింది. జనవరి 28 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, కేంద్రంతో జరపాల్సిన సంప్రదింపులపై ఎంపీలకు చంద్రబాబు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో పాటు మంత్రి నారా లోకేశ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# రాజ్యాంగమే మనకు మార్గదర్శి...

## - రిపబ్లిక్ డే ముంగిట రాష్ట్రపతి ప్రసంగం

-గణతంత్ర దినోత్సవ పూర్వ సంధ్యలో జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి

-న్యాయం, సోదరభావమే గణతంత్రానికి పునాదులని స్పష్టం చేసిన ద్రౌపది ముర్ము

-దేశాభివృద్ధిలో మహిళలు, రైతులు, శాస్త్రవేత్తల పాత్రను కొనియాడిన రాష్ట్రపతి

-అంబేద్కర్ సందేశాన్ని, సాయుధ దళాల శౌర్యాన్ని ప్రత్యేకంగా గుర్తుచేశారు

-రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలే ప్రభుత్వానికి మార్గదర్శకమని ఉద్ఘాటన

గణతంత్ర దినోత్సవ వేడుకలకు దేశం సిద్ధమవుతున్న వేళ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం సాయంత్రం జాతినుద్దేశించి ప్రసంగించారు. న్యాయం, సోదరభావం అనే రెండు కీలకమైన అంశాలను మన రాజ్యాంగం నిర్వచించిందని, అవే గణతంత్రానికి పునాదులని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దార్శనికత, రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను ఆమె తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు.



# త్యాగంతోనూ ధర్మ పరిరక్షణ సాధ్యమని చాటిన మహనీయుడు శ్రీ గురు తేగ్ బహదూర్

### ఆధ్యాత్మిక శక్తి సామాజిక జీవనానికి దారి చూపాలి

ఆధ్యాత్మిక శక్తి సామాజిక జీవనానికి దారి చూపాలి. మహారాష్ట్ర ఎప్పుడూ ఇదే చెప్పింది. నిజమైన బలం ఆధిపత్యంలో కాదు పరోపకారంలో ఉంటుందని చాటి చెప్పింది. మహారాష్ట్ర ఒక అసాధారణమైన భూమి. ఇది కత్తి, యుక్తి, కరుణ, శక్తి, సంవేదం కలసి జీవించిన నేల. భిన్న శక్తులు కూడా పరస్పర ప్రేరణ కలిగిస్తాయని నిరూపించిన నేల. చత్రపతి శివాజీ నుంచి శ్రీ సంత్ తుకారాం జీ, శ్రీ సంత్ జ్ఞానేశ్వర్ జీ, మహాత్మా జ్యోతీబా పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి మహనీయులను భారత దేశానికి అందించిన నేల మహారాష్ట్ర. సామర్థ్యమే కాదు సద్భావన కూడా అవసరం అన్న విషయాన్ని యావత్ దేశానికి బోధించిన నేల ఇది. అందుకే భారత దేశం తాలూకు ఔన్నత్యం గురించి మాట్లాడిన ప్రతి సారి అందులో మహారాష్ట్ర వాణి కచ్చితంగా వినిపిస్తుంది.

**li దేశానికి విలువల్ని కాపాడే వీరత్వం అవసరం**

నేడు మన దేశానికి మానవ విలువలను కాపాడే వీరత్వం, ఆత్మపరిశీలన చేసుకునే వివేకం కలిగిన నాయకత్వం అవసరం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2047 వికసిత్ భారత్ విజన్ కేవలం ఆర్థిక అభివృద్ధి మంత్రం కాదు. సంస్కృతి, సంప్రదాయం, సామాజిక నిబద్ధత కూడా. యువత భాగస్వామ్యం లేకపోతే అది సాధ్యపడదు. నేడు నాందేడ్ పవిత్ర భూమి నుంచి మనమంతా ఒక సంకల్పం తీసుకుని బయలుదేరుదాం. శ్రీ గురు తేగ్ బహదూర్ జీ చాందినీ చౌక్ లో ఓ వృక్షం మాదిరి ఏ విధంగా అయితే నిల్చున్నారో మన భారతదేశం తాలూకు సార్వభౌమాధికార పరిరక్షణ కోసం మనమంతా వటవృక్షంలా నిలబడదాం. శ్రీ గురు తేగ్ బహదూర్ త్యాగం తాలూకు లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్దామన్నారు.

ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్, సిక్కు మత పెద్దలు శ్రీ బాబా కుల్వంత్ సింగ్, శ్రీ బల్వేందర్ సింగ్ బాబా, శ్రీ బాబూ సింగ్ మహారాజ్ ఇతర మత పెద్దలు, వివిధ రాష్ట్రాలకు చెందిన రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు



# ఈ బడ్జెట్ సెషన్‌లోనే అమరావతికి రాజముద్ర:

**అమరావతికి రాజముద్ర.. ప్రాజెక్టులకు ప్రాధాన్యం**

ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు ఆమోదముద్ర వేయించడంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి కేంద్రంలోని మంత్రులు, అధికారులతో నిరంతరం టచ్‌లో ఉండాలని ఆదేశించారు. రాష్ట్ర అభివృద్ధికి వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, పూర్వోదయ పథకం, పోలవరం, నల్లమల సాగర్ ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతాంశాలుగా తీసుకోవాలని అన్నారు.

ఫిబ్రవరిలో జరగనున్న కలెక్టర్ల సదస్సులో ఎంపీలందరూ వర్చువల్‌గా పాల్గొని రాష్ట్రంలోని క్షేత్రస్థాయి అంశాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలతో సమన్వయం కోసం నియమించిన ఎంపీలు, ఆయా శాఖలకు సంబంధించిన పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని చంద్రబాబు తెలిపారు.

**వివాదాలు వద్దు.. నీళ్లే ముఖ్యం**

నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో పొరుగు రాష్ట్రాలతో వివాదాలు వద్దని, మనకు కావాల్సింది నీళ్లు మాత్రమేనని సీఎం స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన తాజా అంచనాలను కేంద్రానికి సమర్పించామని, ప్రాజెక్టు నిర్మాణం, పునరావాస కార్యక్రమాల కోసం కేంద్రం నుంచి ఇంకా రూ.12,000 కోట్లు రావాల్సి ఉందని సమావేశంలో ప్రస్తావించారు.

2027 జూన్‌లో జరిగే గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. నల్లమల సాగర్ ప్రాజెక్టు అంశం పార్లమెంటులో ప్రస్తావనకు వస్తే, రాష్ట్ర వాదనలను బలంగా వినిపించాలన్నారు. తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి మంజీరాకు నీటిని తరలించినప్పుడు ఏపీ అభ్యంతరం చెప్పలేదని, అలాంటిది నల్లమల సాగర్‌కు తెలంగాణ అభ్యంతరం చెప్పడం సరికాదనే విషయాన్ని కేంద్రానికి స్పష్టంగా వివరించాలని ఎంపీలకు సూచించారు.

**నిధుల సమీకరణే లక్ష్యం**

పూర్వోదయ ప్రాజెక్టు కింద రూ.40 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేశామని, ఇచ్ఛాపురం నుంచి తడ వరకు నాలుగు లేన్ల రైల్వే ట్రాక్ సాధించేలా కృషి చేయాలని చంద్రబాబు కోరారు. రైల్వే శాఖ వద్ద భారీగా నిధులు అందుబాటులో ఉన్నాయని, ఫ్లైఓవర్లు, రోడ్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతి ఎంపీ తమ నియోజకవర్గంలో అవకాశాలను గుర్తించి, నిధులు సాధించాలని చెప్పారు. పీపీపీ పద్ధతిలో ఆసుపత్రుల నిర్మాణానికి కేంద్రం సిద్ధంగా ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సభలో కానీ, బయట కానీ కూటమి లక్ష్యాలకు భంగం కలిగించేలా ఎవరూ వ్యవహరించవద్దని గట్టిగా హెచ్చరించారు.

**జాతీయ అంశాలపైనా గళం విప్పండి**

రాష్ట్ర అంశాలతో పాటు జాతీయ స్థాయిలో ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ఎంపీలు అవగాహన పెంచుకోవాలని చంద్రబాబు సూచించారు. ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టడంలో చొరవ చూపాలని అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ఎంపీలు తమ పరిధిలోని ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు భారతదేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారని, ఇది రాష్ట్రానికి ఉన్న సానుకూల దృక్పథాన్ని తెలియజేస్తోందని ఎంపీలకు వివరించారు

# రాజ్యాంగమే మనకు మార్గదర్శి..

దేశాభివృద్ధి ప్రయాణంలో మహిళలు కీలక మైలురాళ్లను సృష్టిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నారని రాష్ట్రపతి ప్రశంసించారు. దేశ భద్రతకు కాపలా కాస్తున్న సాయుధ బలగాల శౌర్య పరాక్రమాలను కొనియాడుతూ, 'ఆపరేషన్ సిందూర్'ను ఆమె గుర్తుచేశారు. దేశ పురోభివృద్ధికి దోహదపడుతున్న రైతులు, శాస్త్రవేత్తలు, వైద్యులు, సైనిక, పోలీసు సిబ్బంది, వ్యాపారవేత్తలు, యువత సేవలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి ఎన్నికలలో పాల్గొనడం పౌరుల బాధ్యత అని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన సందేశాన్ని రాష్ట్రపతి ఈ సందర్భంగా గుర్తుచేశారు. వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలతో పాటు సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్‌లకు నివాళులర్పించిన కార్యక్రమాలను కూడా ఆమె ప్రస్తావించారు.

భారత ప్రజాస్వామ్య క్యాలెండర్‌లో అత్యంత ముఖ్యమైన ఈ వార్షిక ప్రసంగం దేశవ్యాప్తంగా కోట్లాది మంది పౌరులకు చేరింది. ఆదివారం రాత్రి 7 గంటలకు ప్రారంభమైన ఈ ప్రసంగాన్ని ఆకాశవాణి జాతీయ నెట్‌వర్క్‌తో పాటు అన్ని దూరదర్శన్ ఛానెళ్లలో ప్రసారం చేశారు. మొదట హిందీలో, ఆ తర్వాత ఆంగ్లంలో రాష్ట్రపతి ప్రసంగించారు. అనంతరం, దూరదర్శన్ ప్రాంతీయ ఛానెళ్లు వివిధ ప్రాంతీయ భాషలలో ఈ సందేశాన్ని ప్రసారం చేశాయి. దీనివల్ల దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు తమ మాతృభాషలో రాష్ట్రపతి సందేశాన్ని వినే అవకాశం కలిగింది.


గణతంత్ర భారతదేశం ఆవిర్భవించిన తొలి నాళ్ల నుంచి రాష్ట్రపతి ప్రసంగం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. ఇది దేశ ప్రగతి, విజయాలు, సవాళ్లను సమీక్షించుకోవడానికి ఒక అవకాశంగా నిలుస్తుంది. 1950లో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక రోజుకు గుర్తుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆ రోజునే మన దేశం సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్రంగా అవతరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ప్రసంగం, జనవరి 26 వేడుకలకు స్ఫూర్తిదాయకమైన స్వరాన్ని అందిస్తూ, ఐక్యత ప్రాముఖ్యతను మరోసారి గుర్తుచేసింది.

# 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేసుకోవాలి.


### -మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ.-తహసిల్దార్ శంకరరావు.

, చింతపల్లి :

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని చింతపల్లి తహసిల్దార్ కే శంకర రావు అన్నారు. ఈ మేరకు 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం ను పురస్కరించుకొని మండల కేంద్రమైన చింతపల్లి లో ఆది వారం ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమం తహసీల్దార్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ కూడలి వరకు సాగింది. ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటు కున్న ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తూ, నినాదాలు చేశారు. అనంతరం పాత బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించి ,18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ తహసిల్దార్ శంకరరావు ఉద్యోగులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16వ జాతీయ ఓటర్ల




దినోత్సవం సందర్భంగా, ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు అనేది ప్రజా స్వామ్యంలో ఒక కీలకమైన అంశం అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవడం ద్వారా తమ భవిష్యత్తును నిర్ణయించు కోవచ్చన్నారు.ఓటు హక్కును వినియోగించు కోవడం ద్వారా సమాజంలో మార్పు తీసుకు రావచ్చన్నారు. ఓటు హక్కు కలిగి ఉన్న వారందరూ వారికున్న హక్కులను కాపాడుకోవచ్చన్నారు. ఈ నేపథ్యంలో, ప్రతి ఒక్కరూ




తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు ఓటు హక్కు ప్రాముఖ్యత పై అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ నరేంద్ర, రెవెన్యూ సిబ్బంది బాలరాజు దొర, మొట్టడం కృష్ణమూర్తి, పండయ్య, రెవెన్యూ , సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

# ఈ పురస్కారాలు రాబోయే తరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయి:

ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ... సైన్స్, వైద్యం, కళలు, పశుసంవర్ధక వంటి భిన్న రంగాల్లో తెలంగాణ ప్రతిభ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో చంద్రమౌళి గడ్డమానుగు, కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణియన్, కుమారస్వామి తంగరాజ్‌లకు; వైద్య రంగంలో డాక్టర్ గూడూరు వెంకట్ రావు, డాక్టర్ పాలకొండ విజయ్ ఆనంద్ రెడ్డిలకు, కళల విభాగంలో కూచిపూడి నృత్యకారిణి దీపికా రెడ్డికి పద్మశ్రీలు దక్కాయని గుర్తుచేశారు. పశుసంవర్ధక రంగంలో విశేష సేవలు అందించిన మామిడి రామారెడ్డికి మరణానంతరం ఈ పురస్కారం ప్రకటించడం ఆయన నిస్వార్థ సేవకు దక్కిన నిజమైన గౌరవమని అభిప్రాయపడ్డారు.క్షేత్రస్థాయిలో నిశ్శబ్దంగా సమాజం కోసం పనిచేసే వారిని గుర్తించి గౌరవించడం అభినందనీయమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ పురస్కారాలు కేవలం వ్యక్తులకు దక్కిన గౌరవంగానే కాకుండా, రాబోయే తరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయని ఆకాంక్షించారు. తెలంగాణ గడ్డపై పుట్టిన ప్రతిభావంతులు తమ తమ రంగాల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, దేశ కీర్తిని మరింత ఇనుమడింపజేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పురస్కార గ్రహీతలందరికీ, వారి కుటుంబ సభ్యులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు

# తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదు

తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదని డీఎంకే అధినేత, సీఎం ఎం.కె. స్టాలిన్ స్పష్టం చేశారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 'భాషా అమరవీరుల దినోత్సవం' సందర్భంగా గతంలో హిందీ వ్యతిరేక ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన వారిని ఆయన స్మరించుకున్నారు. హిందీని బలవంతంగా రుద్దడాన్ని తమ రాష్ట్రం ఎప్పటికీ వ్యతిరేకిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా స్టాలిన్ చెన్నైలోని భాషా అమరవీరులు తలముత్తు, నటరాజన్ స్మారకం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీఎండీఏ భవనంలో వారి విగ్రహాలను ఆవిష్కరించారు. "తమిళ భాషను ప్రాణంలా ప్రేమించే రాష్ట్రం, హిందీ రుద్దడాన్ని ఐక్యంగా ఎదుర్కొంది. ప్రతిసారీ అదే తీవ్రతతో నిరసన తెలిపింది" అని స్టాలిన్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందీ వ్యతిరేక ఉద్యమ చరిత్ర, డీఎంకే నేతలు సీఎన్ అన్నాదురై, ఎం. కరుణానిధి పాత్రను వివరిస్తూ ఒక వీడియోను కూడా పంచుకున్నారు.1964-65 మధ్యకాలంలో హిందీకి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో ఆత్మార్పణం చేసుకున్న వారిని తమిళనాడు 'భాషా అమరవీరులు'గా గౌరవిస్తోంది. కేంద్రం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం-2020 ద్వారా హిందీని రుద్దే ప్రయత్నం జరుగుతోందని డీఎంకే ఆరోపిస్తున్న నేపథ్యంలో తమిళనాడులో తమిళం, ఇంగ్లీష్ అనే ద్విభాషా సూత్రమే అమలవుతోంది.మరోవైపు అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ కూడా భాషా అమరవీరులకు నివాళులు అర్పించారు. "తల్లి తమిళం మా ప్రాణంతో సమానం" అని పళనిస్వామి పేర్కొన్నారు.

# ధర్మేంద్రకు పద్మవిభూషణ్... మమ్ముట్టికి పద్మభూషణ్

ఈ ఏడాది మొత్తం 131 మందిని పద్మ పురస్కారాలు వరించాయి. ఇందులో 5 పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి. కళలు, సామాజిక సేవ, సైన్స్, వాణిజ్యం, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఏటా ఈ పురస్కారాలను అందజేస్తారు. ఈసారి అవార్డు గ్రహీతల్లో 19 మంది మహిళలు, 6 మంది విదేశీ/ఎన్నారైలు ఉండగా, 16 మందికి మరణానంతరం ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారాలను మార్చి లేదా ఏప్రిల్ నెలలో రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రదానం చేస్తారు.

పద్మ పురస్కారాల గ్రహీతల జాబితా:

పద్మ విభూషణ్

1. ధర్మేంద్ర సింగ్ డియోల్ (మరణానంతరం) - కళలు - మహారాష్ట్ర
2. కె.టి. థామస్ - పబ్లిక్ అఫైర్స్ - కేరళ
3. ఎన్. రాజం - కళలు - ఉత్తర ప్రదేశ్
4. పి. నారాయణన్ - సాహిత్యం, విద్య - కేరళ
5. వి.ఎస్. అచ్యుతానందన్ (మరణానంతరం) - పబ్లిక్ అఫైర్స్ - కేరళ


పద్మ భూషణ్

1. అల్కా యాగ్నిక్ - కళలు - మహారాష్ట్ర
2. భగత్ సింగ్ కోష్యారీ - పబ్లిక్ అఫైర్స్ - ఉత్తరాఖండ్
3. కల్లిపట్టి రామసామి పళనిస్వామి - వైద్యం - తమిళనాడు
4. మమ్ముట్టి - కళలు - కేరళ
5. నోరి దత్తాత్రేయుడు - వైద్యం - యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
6. పీయూష్ పాండే (మరణానంతరం) - కళలు - మహారాష్ట్ర
7. ఎస్.కె.ఎం. మేలానందన్ - సామాజిక సేవ - తమిళనాడు
8. శతావధాని ఆర్. గణేష్ - కళలు - కర్ణాటక
9. శిబు సోరెన్ (మరణానంతరం) - పబ్లిక్ అఫైర్స్ - ఝార్ఖండ్
10. ఉదయ్ కొటక్ - వాణిజ్యం, పరిశ్రమలు - మహారాష్ట్ర
11. వి.కె. మల్హోత్రా (మరణానంతరం) - పబ్లిక్ అఫైర్స్ - ఢిల్లీ
12. వెల్లపల్లి నటేశన్ - పబ్లిక్ అఫైర్స్ - కేరళ
13. విజయ్ అమృత్‌రాజ్ - క్రీడలు - యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా

# ఓటు హక్కు వజ్ర వజ్రాయుధం లాంటిది

### -తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు -సీనియర్ ఓటర్లకు సత్కారం

బిదేవరపల్లి ;




ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని దానిని సక్రమంగా వినియోగించుకోవాలని దేవరపల్లి మండల తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు. దేవరపల్లి ఎంపీపీ మెయిన్ స్కూల్ నందు తాసిల్దార్ దేవరపల్లి వారి ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఓటర్లు సన్మానించి , కొత్త ఓటర్లు ను ఓటు విలువపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ విద్యార్థులకు పోటీలు నిర్వహించి సర్టిఫికెట్స్ అందజేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని గ్రామంలో ఓటు విలువను తెలుపుతూ ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం. శ్రీనివాస్, ఆర్ ఐ షేక్ కమల్, వీఆర్వో పండు బాబు, బి ఎల్ ఓ లు వీఆర్ఏలు సీనియర్ ఓటర్లు పాల్గొన్నారు.



## నారాయణపేట & మక్తల్ నియోజకవర్గాలలో భారీగా యువత చేరికలు

నారాయణపేట, సింహగర్జన ప్రతినిధి, జనవరి 25 : ఆదివారం నారాయణపేట & మక్తల్ నియోజకవర్గాల జనసేన పార్టీ రాష్ట్ర యువజన అడ్ హాక్ కమిటీ సభ్యుడు డా మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన జనసేన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మున్సిపల్ ఎన్నికల కో- ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో నారాయణపేట & మక్తల్ నియోజకవర్గంలో భారీగా యువత చేరికలు జరిగాయి. ఈ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి సుమారు పది మంది ఆస్పిరెంట్లు అప్లికేషన్లు స్వీకరించి పోటీకి సిద్ధమయ్యారు. వారినీ ప్రేమ కుమార్ జనసేన పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లే విధంగా, అర్హత, నిబద్ధత మరియు ప్రజాసేవా దృక్పథం కలిగిన అభ్యర్థులను ఎంపిక చేయాలనే ఉద్దేశంతో ఆస్పిరెంట్ మెంబర్స్ సెలెక్షన్ కోసం జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే నాయకత్వాన్ని ఎంపిక చేయడమే ఈ ప్రక్రియ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు

## "వడ్డి"ని కలిసిన కార్యకర్తలు

తాడేపల్లిగూడెం, ( పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: మండలంలోని జగ్గన్నపేట, మోదుగుంట, ఉప్పరగూడెం గ్రామానికి చెందిన వైశ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జి వడ్డీ ప్రోగ్రాం నాయుడిని శనివారం ఆయన గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘురాం నాయుడు ఈ నెలలో నిర్వహించే నియోజకవర్గం సంబంధించిన అంశాలపై వారితో చర్చించారు. కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, తాడేపల్లిగూడెం ఎంపీపీ పోనుకుమాటి శేషులత పాల్గొన్నారు.

## సింహగిరి పై రథసప్తమి వేడుకలు

సింహాచలం:: ప్రత్యక్షదైవం సూర్యనారాయణ స్వామి వారు ఈ రోజు నుంచి తన దిశను ఉత్తర దిశకు మార్చుకుని ప్రయాణిస్తూ లోకానికి వెలుగు ప్రసాదిస్తాడు,కనుక ఈ సప్తమి రోజు న రథసప్తమి గా భావించి సూర్యదేవుని కి పూజలు చేస్తారు,ఈ రథసప్తమి ని పురస్కరించుకుని సింహాచలంలో అప్పన్న సన్నిధిలో గల రాతి రథం పై ఆలయ వైధికులు సూర్యనారాయణ స్వామి ని ఆసీనులు గావించి ప్రత్యేక పూజలు చేశారు,ఈ పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి సేవించి తరించారు,అలాగే సింహాచలం గోశాలలో ఉన్న సూర్యనారాయణ స్వామి వారికి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా సింహాచలం దేవస్థానం అధికారులు స్వామి దర్శనం కొరకు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు,అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## జహీరాబాద్ ప్రాంతానికి చెందిన వాసికి నంది అవార్డు

జహీరాబాద్)

జహీరాబాద్ ప్రాంతానికి చెందిన ప్రముఖ సినిమాటోగ్రాఫర్‌కు ప్రతిష్టాత్మక బంగారు నంది అవార్డు లభించడం విశేషం.రుద్ర బెస్ట్ హెల్పింగ్ ఫౌండేషన్ మరియు రుద్ర టీవీ ఆధ్వర్యంలో, సంస్థ అధినేత పి. రుద్ర శ్రీనివాస్ రావు వివిధ కళారంగాల్లో ప్రతిభ కనబరిచిన కళాకారులను గుర్తించి, వారి కళాసాధనకు ప్రోత్సాహంగా బంగారు నంది అవార్డులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ప్రాంతం, కోహిర్ మండలం, గురుజువాడ గ్రామానికి చెందిన ప్రముఖ సినిమాటోగ్రాఫర్ జి. చంద్రశేఖర్ సినిమాటోగ్రఫీ విభాగంలో ఉత్తమ సినిమాటోగ్రాఫర్ అవార్డును అందుకున్నారు. సినిమాటోగ్రఫీ రంగంలో ఆయన చూపిన అసాధారణ ప్రతిభ, దృశ్యాల రూపకల్పనలో కనబరిచిన సృజనాత్మకతకు ఈ అవార్డు రూపంలో గుర్తింపు లభించింది.స్థానిక ప్రతిభావంతులను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు, కళాకారుల్లో దాగి ఉన్న కలలను గుర్తుచేస్తూ, వారు మరింత ఎదగడానికి ప్రేరణగా నిలుస్తున్నాయి. ఈ అవార్డు జహీరాబాద్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది.

## ప్రథమ వర్ధంతి సభ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు బాపు మల్ శెట్టి

నారాయణ ఖేడ్)

నారాయణఖేడ్ డివిజన్-నాగాల్ గిద్ద మండలం ఎస్గి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది కీర్తిశేషులు బాల్కి కిషన్ రావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం దార్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మల్ శెట్టి పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు ఈ సందర్భంగా బాపు మల్ శెట్టి మాట్లాడుతూ కీర్తిశేషులు బాల్కి కిషన్ రావు న్యాయవాదిగా రాజకీయంగా సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అవినీష్ రావ్. ప్రముఖ న్యాయవాది అనంతరావు కులకర్ణి. అంబేద్కర్ ఫూలే సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు రహీం. రాష్ట్ర ఉపాధ్యక్షులు పండరి. హనుమంతరావు పాటిల్. రామ్ పాటిల్. తదితరులు పాల్గొన్నారు.






## సత్యదేవుని సన్నిధిలో ఘనంగా రథసప్తమి వేడుకలు

అన్నవరం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 25 : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో రథసప్తమి సందర్భంగా రత్నగిరి పై వార్షిక కల్యాణవేదిక వద్ద వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకులు పురోహితులు ఘనంగా రథసప్తమి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకుడు కోటసుబ్బయ్య,ఆలయ అర్చకులు, పురోహితులు విగ్నేశ్వరుడికి పూజలు నిర్వహించి, తదుపరి కలియుగ ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదనంతరం 11 గంటలకు పురోహితులు సూర్య భగవానుడికి వివిధ ఆసనాల్లో సూర్య నమస్కారాలు నిర్వహించి నీరాజనం మంత్రపుష్పములు సమర్పించి సూర్య భగవానుడికి ఎంతో ప్రీతికరమైన క్షీరాన్నం (పరవాన్నం) పిడకలపై వండి సూర్య భగవానుడికి నివేదింపజేసిన అనంతరం రథసప్తమి పూజలో పాల్గొన్న భక్తులకు, గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకుడు కోటసుబ్బయ్య, దేవస్థానం డిప్యూటీ కమిషనర్ బాబురావు, కళ్యాణబ్రహ్మ చామర్తి కన్నబాబు, పాలంకి పట్టాభిరామమూర్తి, ఆలయ అర్చకులు వెంపటి గురు దత్తాత్రేయ శర్మ, ఇంద్రగంటి సుధీర్, శివ, సాయి, ఆలయ ఏఈఓ దామెర వెంకట కృష్ణారావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ గణపతి మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సత్యదేవుని రథ సేవ




అన్నవరం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 25 : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శ్రీ సత్యదేవుని రథ సేవ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీస్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములతో అలంకరించి రథ వాహనంపై ఆశీనులు గావించి వేదపండితుల మంత్రోచ్ఛరణ, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, ఆలయ ప్రధాన అర్చకులు, వ్రత పురోహితులు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో ఘనంగా రథ సప్తమి వేడుకలు.

,చింతపల్లి :

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న విజ్ఞాన భారతి పాఠశాల (బి.వి. కె)లో రథసప్తమి కార్యక్రమం నిర్వహించా రు. పాఠశాల ప్రధానాచార్యులు పి. వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాఘ శుద్ధ సప్తమి రోజున సూర్యు ని రథం ఉత్తర దిశకుతిరుగుతుందని అన్నారు. అలాగే ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ సప్తమి రోజున సామూ హిక రథసప్తమి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా సూర్య భగవంతునికి పూజలు నిర్వహించి, సూర్య నమ స్కారములు అందరితో చేయించ డం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో విజ్ఞాన భారతి పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కే రాజారావు , పాఠశాల కరస్పాండెంట్ జి. మోహన్ రావు ఖండాకార్యవర్గ కే శ్రీను , ఉపాధ్యా యులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థు లు తో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నారాయణస్వామి దేవాలయంలో రథసప్తమి వేడుకలు

మార్కాపురం జిల్లా ప్రతినిధి, (ముత్యాల నరేష్ రెడ్డి) జనవరి 25 : రథసప్తమి వేడుకలు సందర్భంగా మార్కాపురం జిల్లా కనిగిరి నియోజకవర్గం సి.యస్.పురంమండలం కోవిలంపాడు మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానములో అంగరంగ వైభవంగా శ్రీ స్వామి వారి రథోత్సవం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించుకున్న కాకినాడ జిల్లా ఎస్పీ బింధు మాధవ్

అన్నవరం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 25 : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారిని కాకినాడ జిల్లా ఎస్పీ బింధు మాధవ్ కుటుంబ సమేతముగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ బాబురావు, ఏఇఓ దామెర కృష్ణారావు, పిఆర్ఓ అనకాపల్లి ప్రసాద్, ఆలయ విభాగం అధికారి గణపతి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద



పండితులు వేద ఆశీస్సులు అందజేయగా, డిప్యూటీ కమిషనర్ బాబురావు శ్రీ స్వామివారి శేష వస్త్రమును, శ్రీ స్వామివారి ప్రసాదమును, శ్రీ స్వామివారి చిత్ర పటమును అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.రమణ, గంటా విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మర్రెడ్డి శ్రీనివాస్ కు ఎమ్మెల్యే జోగేశ్వరరావు, లీలాకృష్ణలు పరామర్శ

మండపేట, సింహగర్జన ప్రతినిధి, జనవరి 25 : మాతృ వియోగంతో బాధపడుతున్న జనసేన రాష్ట్ర నాయకుడు, ద్వారపూడి మాజీ సర్పంచ్ మర్రెడ్డి శ్రీనివాస్ ను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణలు ఆదివారం పరామర్శించారు. ఈ సంధర్భంగా దివంగత మర్రెడ్డి సుబ్బాయమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ



ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పరామర్శలో ఎంపిపి ఉండమట్ల వాసు, మండపేట మండల మాజీ అధ్యక్షుడు యరగతపు బాబ్జి, సత్తి సత్యనారాయణ, చేకూరి రమేష్ రాజు, తానంకి చంద్రశేఖర్, చింతా దొరబాబు, సత్తింశెట్టి సాయి, లక్ష్మీ వీరభద్రరావు, కుంచె ప్రసాద్, జొన్నపల్లి సూర్యారావు, శెట్టి రవి తదితరులున్నారు.

## సమాజంలో ప్రతివ్యక్తి బాధ్యతగా ఉండాలి : లక్ష్మిదుర్గ

రాజమహేంద్రవరం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 25 : ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్, జీవనది ఫౌండేషన్ సంయుక్తంగా యస్.కె.వి.టి.డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్ సహాయంతో రాజమండ్రి గౌతమీ ఘాట్ శుభ్రం చేశారు. ఈ సందర్భంగా గోదావరి నదికి విచ్చేసిన భక్తులకు సమాజంలో ఉన్న ప్రతివ్యక్తి బాధ్యతగా ఉండాలని, ప్లాస్టిక్ వాడవద్దని జీవనది



ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఇంటి లక్ష్మీ దుర్గ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సభ్యులకు, విద్యార్థులకు ఆమె ధన్యవాదములు తెలియజేశారు.

## మృతుడి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం

### -మంత్రాలయం వైయస్సార్సీపి మండల అధ్యక్షులు జి .భీమ రెడ్డి

మంత్రాలయం: మంత్రాలయం మండలం లోని రచ్చుమర్రి గ్రామంలో బోగా వీరేష్ మరణించడంతో ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో ఎల్లప్పుడూ అండగా ఉంటామని వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి. భీమిరెడ్డి. అన్నారు. ఆదివారం రచ్చుమర్రి గ్రామానికి చేరుకుని బోగా వీరేష్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , రాంపురం రెడ్డి సోదరుల తరుపున తక్షణ సహాయం కింద రూ 10 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకోబా, వైఎస్సార్సీపీ నాయకులు రోగప్ప, బొజ్జప్ప, నారయణ, తదితరులు ఉన్నారు

# మైత్రి మూవీస్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా విడుదల కానున్న "సుమతీ శతకం" చిత్రం నుండి రెండవ సాంగ్ 'సుమతి సుమతి' విడుదల




హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, జనవరి 25 : విజన్ మూవీ మేకర్స్ బ్యానర్ పై సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మాతగా, ఎం.ఎం.నాయుడు రచన దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సుమతీ శతకం. అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో టేస్టీ తేజ, మహేష్ విట్ట, జె.డి.వి.ప్రసాద్, ఆకెళ్ళ గోపి కృష్ణ, కిరణ్ విజయ్, మిర్చి కిరణ్, నెల్లూరు నీరజ, మలక్పేట్ శైలజ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి నహిద్ మహమ్మద్ ఎడిటింగ్ చేయగా, ఎస్.హాలేష్ సినిమాటోగ్రాఫర్ గా చేశారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదల అయిన ఫస్ట్ లుక్ & టీజర్ కు ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభించింది. ఫిబ్రవరి 6వ తేదీన మైత్రి మూవీస్ డిస్ట్రిబ్యూటర్స్ సంస్థ ద్వారా ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా ఈ చిత్రం నుండి వచ్చిన పాట "సుమతి సుమతి...". కృష్ణ మాదినేని రాసిన ఈ పాటకు గోల్డ్ దేవరాజ్ స్వరాన్ని అందించగా సుభాష్ ఆనంద్ సంగీతం ఈ పాటను మరింత వినసంపుడిగా మార్చింది. "నా కుట్టీ కుట్టీ సుమతీ, నా చిట్టీ చిట్టీ సుమతీ..." అంటూ సాగిన ఈ సాంగ్ విజువల్స్ చూస్తే అమర్దీప్ తాను ప్రేమించిన అమ్మాయి గురించి పాడుతున్నట్లు తెలుస్తుంది. అలాగే పాటలోని డాన్స్ స్టెప్స్ కూడా సింపుల్ గా ఉంటూనే సరికొత్తగా ప్రేక్షకులను ఆకర్షించేలా ఉన్నాయి. ముందు ముందు యువత తమ ప్రేయసిని తలుస్తూ పడేలా ఈ పాట చార్ట్ బస్టర్ అవుతుందని అర్థం అవుతుంది. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన 'ఎక్కడే ఎక్కడే' పాట ప్రేక్షకుల పట్ల చక్కటి స్పందనను అందుకుంది.

– నటీనటులు : అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి, టేస్టీ తేజ, మహేష్ విట్ట, జీణం ప్రసాద్, ఆకెళ్ళ గోపి కృష్ణ, కిరణ్ విజయ్, మిర్చి కిరణ్, నెల్లూరు నీరజ, మలక్పేట్ శైలజ తదితరులు.

**- సాంకేతిక నిపుణులు :**

రచన, దర్శకత్వం : ఎంఎం నాయుడు
నిర్మాత : సాయి సుధాకర్ కొమ్మాలపాటి
బ్యానర్ : విజన్ మూవీ మేకర్స్
సమర్పణ : కొమ్మాలపాటి శ్రీధర్
సినిమాటోగ్రాఫర్ : ఎస్ హాలేష్
ఎడిటర్ : నహిద్ మహమ్మద్
సంగీతం : సుభాష్ ఆనంద్
డైలాగ్స్ : బండారు నాయుడు
పిఆర్ఓ : మధు విఆర్
డిజిటల్ మార్కెటింగ్ : హౌస్ ఫుల్ మీడియా, డిజిటల్ దుకాణం

– పాటల వివరాలు :

పాట : సుమతి సుమతి
లిరిసిస్ట్ : కృష్ణ మాదినేని
గాయకుడు : గోల్డ్ దేవరాజ్
సంగీతం : సుభాష్ ఆనంద్







Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com